యాదగిరిగుట్టలో భక్తుల సందడి

క్యూలో నిల్చున్న భక్తులు..

యాదగిరిగుట్ట, మే18 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. తిరుమాఢ వీధులు, ప్రసాద విక్రయశాల, క్యూ కాంప్లెక్స్ భక్తులతో నిండిపోయాయి. స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఉదయం స్వామివారికి సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు కల్యాణమూర్తులకు గజవాహన సేవ నిర్వహించారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో తూర్పునకు అభిముఖంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు కల్యాణోత్సవం జరిపారు. ఉదయం సుప్రభాత సేవతో నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన జరిపారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు నిర్వహించారు. స్వామివారిని సుమారు 40 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.51,81,041 ఆదాయం సమకూరినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

జూన్ 1 నుంచి సంప్రదాయ వస్త్రాలు తప్పనిసరి..

స్వామివారి ఆర్జిత పూజల్లో పాల్గొనే భక్తులకు దేవస్థానం సంప్రదాయ వస్త్రాలను తప్పనిసరి చేసింది. జూన్ 1 నుంచి బ్రేక్ దర్శనం, సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవం, జోడు సేవ, సువర్ణ పుష్పార్చనలో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రాలు ధరించి పాల్గొనాలని ఆలయ అధికారులు వెల్లడించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ సంచులను పూర్తిస్థాయిలో నిషేధిస్తున్నట్లు తెలిపారు.

ఐఐఎం, ఎన్ఐటీల్లో గురుకుల విద్యార్థినులకు సీట్లు

బీబీనగర్, మే 18 : మండలంలోని రాఘవాపురం పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినులు ఆర్.వీణ, నాగ సుప్రీత ఐఐఎం(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్)లో, భార్గవి ఎన్ఐటీ(నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో సీట్లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగశర్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల విద్యార్థినులు సాధించిన ఘనతను గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి ఎక్స్‌లో అభినందించినట్లు తెలిపారు.

విద్యార్థినులను ఎక్స్‌లో ప్రశంసించిన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి

పట్టభద్రుల ఎన్నికలో రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

● బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు నాగరాజు

ఆత్మకూరు(ఎం), మే18 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రశ్నించే గొంతుక, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు చుంచు నాగరాజు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పట్టభద్రులంతా రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో సంఘం మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేశ్, కార్మిక విభాగం మండల సెక్రటరీ జనరల్ కదిరె నవీన్, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల రాజు, కూరెళ్ల వినయ్, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి మణికుమార్, విఘ్నేశ్ పాల్గొన్నారు.

అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి

● డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని

తుర్కపల్లి, మే 18 : ప్రస్తుతం ప్రజలను వేధిస్తున్న అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రపంచ రక్తపోటు వారోత్సవాలను పురస్కరించుకొని పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది, రోగులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాలానుగుణంగా ఆహారపు అలవాట్లతో రక్తపోటు రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దవాఖానలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సుధీర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూర్‌లో బ్రహ్మంగారి సేవ ఊరేగింపు

మోత్కూరు, మే 18 : మున్సిపాలిటీ కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పూజలు చేశారు. అనంతరం బ్రహ్మంగారి సేవను పట్టణంలో ఊరేగింపు చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, విశ్వకర్మ మనుమయ సంఘం మండలాధ్యక్షుడు దామరోజు సత్యనారాయణచారి, పట్టణ మాజీ అధ్యక్షుడు దొంతోజు సతీశ్‌చారి, బ్రహ్మచారి, వెంకన్న, చంద్రయ్య, శ్రీను, జలేంద్రాచారి, భిక్షం పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు

● హాజరుకానున్న మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

భువనగిరి అర్బన్, మే 18 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నేడు భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారు.

ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కల్లకుంట్ల తారకరామారావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరు కానున్నారు. సమావేశానికి జిల్లా, పట్టణ, మండల, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, ఓంప్రకాశ్‌గౌడ్ కోరారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి : నగేశ్

బీబీనగర్ : నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని సాయి కన్వెన్షన్‌లో నేడు నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌వీ భువనగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. పట్టభద్రులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పెద్ద సంఖ్యలో తరలిరావాలి : వెంకటేశ్

బొమ్మలరామారం : నేడు ఆలేరులోని ఇమ్మడి నర్సింహా గార్డెన్స్‌లో నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ సమావేశానికి మండలంలోని పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, జూపల్లి భరత్, బండి మహేశ్‌గౌడ్, బేతాళ పాండు, గుండోజి వెంకటేశ్ పాల్గొన్నారు.

పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్యకు సన్మానం

రామన్నపేట, మే18 : పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యను ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ బ్రహ్మానంద శనివారం వెల్లంకి గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన సొంత ఇంటిని రెండు లక్షల పుస్తకాలతో గ్రంథాలయంగా మార్చడంలో కూరెళ్ల కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఆయన వెంట డాక్టర్ ఎన్.అశోక్, మాజీ సర్పంచ్ కూరెళ్ల నర్సింహాచారి, తాటిపాముల స్వామి, జినుక గోవర్ధన్ ఉన్నారు.

పద్మశ్రీ కూరెళ్లను సన్మానిస్తున్న ప్రొఫెసర్ బ్రహ్మానంద

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ

భూదాన్‌పోచంపల్లి, మే 18 : నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనూరాధ హెచ్చరించారు. శనివారం పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్‌తోపాటు పలు ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు చేశారు. సీడ్ ఇన్వాయిస్, లాట్ నంబర్, స్టాక్ రిజిస్టర్ మెయింటనెన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న షాపులలో విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే డీలర్ల వద్ద సంబంధిత రసీదు పొందాలని, పంట కోతలు పూర్తయ్యేవరకు రసీదులు భద్రపరచుకోవాలని సూచించారు. లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, ప్యాకింగ్, వ్యాలిడిటీ డేట్‌ను సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు దేవ్‌సింగ్, పీఏసీఎస్ సీఈఓ బాల్‌రెడ్డి, ఏఈఓ నరేశ్ పాల్గొన్నారు.

విత్తనాలను పరిశీలిస్తున్న డీఏఓ అనూరాధ, ఏడీఏ దేవ్‌సింగ్

రోగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి

● చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, మే 18 : స్వచ్ఛంద సేవా సంస్థలు రోగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణంలో కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు హైదరాబాద్‌కు చెందిన రిలయబుల్ ట్రస్ట్ అందజేసిన రూ.2 లక్షల విలువైన నిత్యావసరాలను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కండరాల క్షీణత వ్యాధికి సరైన మందులు లేవని పేర్కొన్నారు. బాధితులకు సాయం అందజేస్తున్న రిలయబుల్ ట్రస్ట్ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తుపాకుల రవి, ఆముదాల రమేశ్, కత్తుల బాలకృష్ణ, సుధీర్, సుక్క సుదర్శన్, వేణుకుమార్ పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

ఆర్థిక మోసాలపై అవగాహన అవసరం

● సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కౌన్సిలర్ భానుశ్రీ

బొమ్మలరామారం, మే 18 : ఆర్థిక మోసాలపై అవగాహన అవసరమని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కౌన్సిలర్ భానుశ్రీ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ సేవల గురించి మండలంలోని రామలింగంపల్లి, తూంకుంట గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఆమె శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం బడ్జెట్ రూపొందించుకొని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించేందుకు తమ సంస్థ సభ్యులు నిరంతరం కృషి చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌టీ ఎన్‌జీఓ కౌన్సిలర్ విశ్వనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటేశ్, స్వరూప, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవల గురించి వివరిస్తున్న భానుశ్రీ

ధర్మారెడ్డిపల్లి కాల్వలో గుర్రపు డెక్క తొలగింపు

వలిగొండ, మే 18 : రైతులకు సాగు నీరందించే ధర్మారెడ్డిపల్లి కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పూడికతీత పనులు చేపట్టి రైతుల సంక్షేమానికి సాయపడుతున్న దివిస్ కంపెనీ సేవలు అభినందనీయమని నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇంజినీర్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోకారం గ్రామ పరిధిలోని రామసముద్రం చెరువుకు నీరందించే ధర్మారెడ్డిపల్లి కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్కతోపాటు పూడికతీత పనులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. దివిస్ సహకారంతో చేపట్టిన పనులతో గోకారం, సంగెం గ్రామాల పరిధిలోని రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఏఈ సదానందం, దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకట్‌రాజు, అంకంరావు, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

గోకారం వద్ద ధర్మారెడ్డిపల్లి కాల్వలో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభిస్తున్న నీటి పారుదల శాఖ డీఈ కృష్ణారెడ్డి

రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

ఆత్మకూరు(ఎం), మే 18 : మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఏఈఓ మనీషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు 30 కిలోల బ్యాగ్ సబ్సిడీ పోగా రూ.1,116, జనుము 40 కిలోల బ్యాగ్ సబ్సిడీ పోగా రూ.1,448లకు లభించునని, కావాల్సిన రైతులు ఆధార్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాపీలు అందజేసి తీసుకెళ్లాలని సూచించారు.

ఆలేరు రూరల్ : ఆలేరు పీఏసీఎస్‌లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాలు కావాల్సిన వారు ఆధార్, పట్టాదారు పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు అందజేసి తీసుకెళ్లాలని సూచించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వలిగొండ, మే18 : టాటా ఏస్‌లో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్థానిక పోలీసులు పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు. రెడ్లరేపాక పరిధిలోని కోళ్లఫామ్‌కు టాటా ఏస్‌లో బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి బియ్యంతోపాటు వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యాన్ని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎప్‌సెట్‌లో వెల్లంకి విద్యార్థినికి 142వ ర్యాంక్

రామన్నపేట, మే 18 : మండలంలోని వెల్లంకికి చెందిన కూరెళ్ల వెన్నెలకు శనివారం ప్రకటించిన టీఎస్ ఎప్‌సెట్ ఫలితాల్లో అగ్రికల్చర్ ఫార్మసీ విభాగంలో 142వ ర్యాంక్ సాధించింది. కూరెళ్ల భిక్షమాచారి-కవిత దంపతుల కుమార్తె వెన్నెల చౌటుప్పల్ గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ హైదరాబాద్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చదివింది.

బొందుగులలో ధాన్యం చోరీ

రాజాపేట, మే 18 : మండలంలోని బొందుగులలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధాన్యం చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన జెట్ట కొమురయ్య గ్రామ శివారులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో పది రోజుల క్రితం ధాన్యం తీసుకొచ్చాడు. కాగా, రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కుప్పపై ఉన్న టార్పాలిన్ తీయగా ఒక పక్కన ధాన్యం చోరీకి గురైనట్లు గుర్తించారు. సుమారు 10 బస్తాల ధాన్యం అపహరణకు గురైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

లారీ పల్టీ.. నలుగురికి గాయాలు

వలిగొండ, మే18 : కలపను తరలిస్తున్న లారీ పల్టీ కొట్టిన ఘటనలో ముగ్గురు తీవ్రంగా, ఒకరు స్వల్పంగా గాయపడిన ఘటన మండలంలోని గోకారం సమీపంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కలప లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి గోకారం సమీపంలో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో నలుగురు గాయపడ్డట్లు గుర్తించిన స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది వచ్చి తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్ వెంకటేశ్, కూలీలు భరత్, రాధికతోపాటు స్వల్పంగా గాయపడిన మరొకరిని చౌటుప్పల్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు 108 పైలెట్ సురేశ్, ఈఎంటీ సాలయ్య తెలిపారు.

గడ్డి వాము దగ్ధం

సంస్థాన్ నారాయణపురం, మే 18 : మండల కేంద్రంలో చిలివేరు గాలయ్య బావి వద్ద ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని శనివారం ఉదయం గడ్డి వాము దగ్ధమైంది. గమనించిన చుట్టుపక్కల రైతులు నీళ్లు పోసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ, మంటలు అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో సుమారు రూ.50వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం అదుకోవాలని రైతు కోరారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

● జడ్పీ సీఈఓ శోభారాణి

బీబీనగర్, మే 18 : అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ శోభారాణి ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్ 10నాటికి మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

వాసవీమాత జయంత్యుత్సవాలు

భువనగిరి కలెక్టరేట్ : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

భువనగిరి కలెక్టరేట్, మే 18 : వాసవి నిత్యాన్నదాన సత్రం, వృద్ధాశ్రమ ట్రస్ట్ సురేంద్రపురి ఆధ్వర్యంలో శనివారం వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు విశేష పంచామృత అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు అయిత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ, కోశాధికారి బీల విజయ్‌కుమార్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం వాసవీ మాత జయంతి ఉత్సవాలను పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకం, కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్, మంచికంటి భాస్కర్, కామిశెట్టి శైలజాభాస్కర్, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, నుడిపాటి రవి, సోమారపు సత్తయ్య, తడకమళ్ల శ్రీనివాస్, ఉప్పల కృష్ణమూర్తి, ఊర కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడండి

● సీపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్‌కు వినతి



తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వలిగొండ, మే18 : మండలంలోని గోకారం, జాలుకాల్వ పరిధిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరతతోపాటు లారీల సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయినా పట్టించుకునే నాథుడే లేరని, మిల్లర్లు కటింగ్‌ల పేరతో రైతులను నిండా ముంచుతున్నారని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ఏ-గ్రేడ్ కింద కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కార్యక్రమంలో సీపీఎం గోకారం శాఖ కార్యదర్శి కవిడి సురేశ్, నాయకులు వెంకటయ్య, వెంకటేశ్, యాదగిరి, మల్లేశం, జంగయ్య, బాలకృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.

మంగ్తూకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్

తుర్కపల్లి మండలవాసి మంగ్తూకు డాక్టరేట్

తుర్కపల్లి, మే 18 : మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని కర్ర లగడ్డతండా వాసి గుగులోతు మంగ్తూ శనివారం బీఆర్ఏఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ బి. శ్రీనివాస్ చేతుల మీదుగా పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నాడు. యూనివర్సిటీలోని అర్థశాస్త్రం విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో గుగులోతు మంగ్తూ 'యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యవసాయంపై రైతుబంధు ప్రభావం' అనే అంశంపై చేసిన పరిశోధనను విశ్వవిద్యాలయం వారు మూల్యాకనం చేసినన అనంతరం బాహ్య పరిశోధకుల ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన బోర్డ్ ఆఫ్ వైవాఓస్ పరిశీలించి మంగ్తూకు డాక్టరేట్ అందజేశారు. డాక్టరేట్ పొందిన మంగ్తూను పలువురు మండలవాసులు అభినందించారు.

ప్రజలకు అవగహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్ రవీందర్

సహకార బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

● బ్యాంక్ మేనేజర్ రవీందర్

రామన్నపేట, మే 18 : సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ ఉప్పల రవీందర్ సూచించారు. శనివారం మండలంలోని జనంపల్లిలో బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవల గురించి ప్రజలకు వివరించారు. విద్యార్థుల పైచదువులు, బంగారు ఆభరణాలపై రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాంబయ్య, సంఘం కార్యదర్శి జంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి కల్యాణం

వలిగొండ, మే18 : మండలంలోని వెల్వర్తిలో వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మ